



# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

4 పేజీలు

గురువారం 23, జనవరి 2025





# అమర జవాన్ కార్తీక్ యాదవ్ కు కన్నీటితో వీడ్కోలు

**భరత మాత కోసం జమ్ము కాశ్మీర్ లో ఉగ్ర వాదుల కాల్పులలో గాయపడి వీర మరణం పొందిన అమర జవాన్ కార్తీక్ యాదవ్ కు కన్నీటితో వీడ్కోలు పలికిన తల్లి దండ్రులు..**

**ఎగువ రాగిమాని పెంట గ్రామస్తులులి ..**

**28 ఏళ్ల బిడ్డను పోగొట్టు కున్న ఆ తల్లి (సెల్వి) శోకం తీరనిది... కానీ దేశం కోసం బిడ్డ ప్రాణాలర్పించాడని ఆ తల్లిదండ్రులు సెల్వి,వరద రాజులు గర్వ పడు తున్నారు..**



బంగారు పాల్యం జనవరి 22 మనం న్యూస్: ప్రభుత్వ అధికార లాంచనాల నడుమ బుధవారం స్వగ్రామమైన బంగారు పాళ్య%శీ% మండలం ఎగువ రాగిమానిపెంట లో మ.3.45 గం లకు అంతిమ క్రియలు జరిగాయి... డెత్ సర్మనీ పరేడ్ లో 4/8 గురా? రైఫిల్ బెటాలియన్ లెఫ్టినెంట్ శివరాజ్ సింగ్ గిల్...... నేతృత్వం లో 35 మంది తో పెరేడ్ నిర్వహించి గౌరవ వందనం చేశారు.. 23 మంది పెరేడ్ చేసి గాలి లోకి కాల్పులు చేశారు. అనంతరం అంత్య క్రియలను పూర్తి చేసారు. .

ఈ అంతిమ సంస్కారానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,పూతల పట్టు, చిత్తూరు శాసనసభ్యులు కె.మురళి మోహన్,గురజాల జగన్మోహన్, చిత్తూరు నగర మేయర్ అముద,చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు విచ్చేసి వీర జవాన్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారి ప్రగాఢ సానుభూతి ని తెలియ జేశారు. వీరి తో పాటు పలమనేరు ఆర్డిఓ భవాని బంగారు పాళ్య%శీ% తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం,ఎం ఈ జీ సంఘం, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసారు జమ్మూ కాశ్మీర్ లో ఉగ్ర వాదుల కాల్పుల్లో అమరు డైన పంగల కార్తీక్ యాదవ్ (28 సం.రాలు) స్వగ్రామం బంగారు పాళ్య%శీ% మండలం ఎగువ రాగిమాను పెంట... వీరి తల్లిదండ్రులు సెల్వి , వరదరాజులు,...అన్న రాజేష్..

పదేళ్ల క్రితం ఆర్మీ లో చేరిన కార్తీక్ యాదవ్ రాజస్థాన్ ఆర్మ్ డ్ రెజిమెంట్ లో ఏడేళ్ల పాటు పనిచేశాక రెండేళ్ల క్రితం జమ్మూ కు బదిలీ అయ్యారు. ఉగ్రవాదులను ఎరివేసే కూంబింగ్ రైఫిల్ విభాగంలో పనిచేస్తున్నారు. ఆదివారం జమ్మూ కాశ్మీర్ లో ఉగ్ర వాదులతో జరిగిన పోరు లో కార్తీక్ తీవ్రంగా గాయపడి ఆర్మీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించారు.

వీర జవాన్ మరణ వార్త పై గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు జిల్లా ఇన్చార్జి మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి,మంత్రి నారా లోకేష్,చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాద రావు, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వీర జవాన్ కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ పార్టీ సునీల్ కుమారు. మాజీ జడ్పీ చైర్మన్ రాష్ట్ర పాలయకరి చైర్మన్ ఎం బి.కుమార్ రాజా. వైయస్సార్ పార్టీ వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి. మాజీ సింగిల్ విండో అధ్యక్షులు దత్తు రెడ్డి. కోఆప్షన్ నెంబర్ అను. స్థానిక సర్పంచి తోట శ్రీహరి. మైనార్టీ నాయకుడు ఉపాధ్యక్షులు సర్దార్. ఉప సర్పంచ్ కామరాజు. మండల సిసిఎల్ అధ్యక్షులు నాగరాజా. వైయస్సార్ పార్టీ పెద్దాయన గోవిందస్వామి. బలిజపల్లి బాబు. సోము. నవీను బాలాజీ. తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఎన్.పి జయప్రకాష్. పార్లమెంటు బిసి సెల్ సభ్యులు కోదండ యాదవ. పార్లమెంటు సభ్యులుసర్పంచ్ల సంఘం అధ్యక్షులు కోకా ప్రకాష్ నాయుడు. బాలచంద్ర. రామ్మూర్తి. బాబు నాయుడు. తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు లోకనాథ్ నాయుడు. మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు. బాబు రాజేంద్రప్రసాద్. సీఐ కత్తి శ్రీనివాసులు. వీఆర్వో రామకృష్ణ.పలువురు గ్రామస్తులు రాజకీయ నాయకులు

# అధికార లాంఛనాల నడుమ అమర జవాన్ కార్తీక్ యాదవ్ అంత్యక్రియలు

**పాల్గొన్న జిల్లా కలెక్టర్, పూతలపట్టు, చిత్తూరు ఎం ఎల్ ఏ**

**అంత్యక్రియాలలో పాల్గొనడానికి వేలాదిగా తరలి వచ్చిన యువత**

**దేశం కోసం పోరాడాలన్న యువతకు స్ఫూర్తిగా నిలిచిన వీర జవాన్ కార్తీక్ యాదవ్..**

**వీర జవాన్ కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారాలు అందిస్తాం :జిల్లా కలెక్టర్**

**కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదులతో పోరాడి మరణించిన వీర జవాన్ కార్తీక్**

**వీర జవాన్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం:పూతలపట్టు శాసన సభ్యులు**




బంగారుపాళ్యం, జనవరి 22: కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదులతో జరిగిన భీకర పోరాటంలో మరణించిన వీర జవాన్ కార్తీక్ కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.


బుధవారం వీర జవాన్ కార్తీక్ కు తన స్వగ్రామమైన బంగారుపాళ్యం మండల, ఎగువ రాగిమానుపెంటలో అధికారిక లాంఛనాలతో నిర్వహించిన అంత్యక్రియలలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు,చిత్తూరు ఎం ఎల్ ఏ లు కే.మురళీ మోహన్, గురజాల జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీర జవాన్ కార్తీక్ యాదవ్ కాశ్మీర్ సరిహద్దుల్లో ఆదివారం ఉగ్రవాదులతో పోరాడి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మరణించారని, వీరోచితంగా పోరాడి అసువులు బాసిన వీర జవాన్ కార్తీక్ కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా నిలిచి పూర్తి సహకారం అందించడానికి ముఖ్యమంత్రి కార్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. వీరమరణం పొందిన వీర జవాన్ కార్తీక్ దేశం కోసం పోరాడాలన్న యువతకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. వీర జవాన్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడం జరుగుతుందన్నారు. కార్తీక్ కుటుంబం వ్యవసాయంపై ఆదారపడి జీవించేవారని వారి కుటుంబానికి ఐదు ఎకరాల భూమి ప్రభుత్వం తరపున అందించే చర్యలు చేపడతామన్నారు.

పూతలపట్టు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదులతో పోరాడి వీరమరణం పొందిన వీర జవాన్ కార్తీక్ దేశం కోసం చేసిన త్యాగం యువతకు ఆదర్శమని తెలిపారు. అమర జవాన్ మరణం అతని కుటుంబానికి తీరని లోటని, కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాధించాలని భగవంతుడిని ప్రార్ధిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనలో ఉన్నారని, కార్తీక్ మరణ వార్త తెలిసిన వెంటనే అతని వీరమరణం వృధా పోకూడదని, రాష్ట్ర ప్రభుత్వం తరపున వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారని తెలిపారు. వీర జవాన్ కుటుంబానికి ఆర్ధిక సహాయం అందేలా జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. ఎగువరాగిమానుపెంటలో కార్తీక్ కుటుంబం నివాసం ఉంటున్న కాలనీకి వీరజవాన్ కార్తీక్ పేరు పెట్టేలా పంచాయతీ తరపున తీర్మానం చేయడం జరిగిందని, అతను చదువుకున్న పాఠశాలలో విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తుకు శ్రమిస్తున్న యువనేత నారా లోకేష్

**మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



శాంతిపురం మండలం జనవరి 22 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ విద్యశాఖ మంత్రి నారా లోకేష్ విజనరీ లీడర్.ప్రపంచ ప్రఖ్యత స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో ఎంబీఏ చదివి నారా లోకేష్ తండ్రిబాటలో ప్రజాసేవ వైపు మొగ్గు చూపారు అని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు.రాష్ట్ర సంక్షేమాభివృద్ధి కోసం తండ్రి చేస్తున్న ప్రయత్నాల్లో తన వంతు సహాయసహకారాలు అందిస్తూ ముందుకు కొనసాగుతున్నారు అన్నారు.ప్రభుత్వ కార్యకలాపాలే కాకుండా పార్టీ కార్యకర్తల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యతను ఇవ్వాలని సంకల్పించిన యువనేత నారా లోకేష్ దేశంలో ఏ రాజకీయ పార్టీలో లేనటువంటి కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచారు.కష్ట కాలాల్లో ఉన్న కార్యకర్తల కుటుంబాలను పార్టీ తరపున ఆదుకునే బృహత్తర కార్యక్రమంతో కార్యకర్తల్లో ధైర్యాన్ని, భరోసాను నింపారు.తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి పార్టీని బలోపేతం చేయడంలో తనదైన శైలిలో సేవలందించారు.2014-19 మధ్య కాలంలో ప్రభుత్వంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసి గ్రామాల్లో సీసీ రోడ్ల తో గణనీయమైన మార్పులు తెచ్చారు, 25 వేల కిలోమీటర్ల సీసీరోడ్లు నిర్మించారు. గ్రామాల్లో 30 లక్షల ఎల్.ఈ.డీ వీధి దీపాలతో విద్యుత్ వెలుగులు నింపారు.2019-24 మధ్య రాక్షసుల పాలనతో నష్టపోతున్న రాష్ట్ర భవిష్యత్తును నిలబెట్టడం కోసం సుదీర్ఘమైన పాదయాత్ర(యువగళం) కు శ్రీకారం చుట్టి, వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడం లో బలమైన పాత్ర పోషించారు. పాదయాత్ర సమయంలో ఎదురైన ఆటంకాలు, అవరోధాలను అలవోకగా ఎదుర్కొంటూ లక్ష్యాన్ని చేరుకున్నారు.రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి వర్యులుగా బాధ్యతలు చేపట్టి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసం శ్రమిస్తున్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారు. జీఓ 117ను రద్దు చేయడంతో పాటు, స్కూళ్లలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు పెద్దపీట వేయడమే కాకుండా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగులు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు నూతన విధానాలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెంచేందుకు అహర్నిశలు శ్రమిస్తూ ప్రపంచస్థాయి దిగ్గజ సంస్థలను ఏపీకి తీసుకురావడంలో చురుకైన పాత్ర పోషించారు. మరిన్ని తీసుకురావడానికి నేడు దావోస్ పర్యటనలో తీవ్రమైన కృషి చేస్తున్నారు.అన్నింటినీ మించి దేశ చరిత్రలో నిలిచిపోయేలా తెలుగుదేశంపార్టీకి కోటి కి పైబడి సభ్యత్వాలను సాధించడంలో లోకేష్ ఘన విజయం సాధించారు. కార్యకర్తలకు బీమా అందించేందుకు విప్లవాత్మక నిర్ణయాన్ని తీసుకున్నారు.రాష్ట్ర పురోభివృద్ధిని తిరిగి పట్టాలెక్కించేందుకు యువనేత, డైనమిక్ మినిస్టర్ శ్రీ నారా లోకేష్ గారి సేవలను వర్ణించాలంటే లెక్కలేనన్ని ఉన్నాయి అన్నారు.రాష్ట్ర యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు శ్రమిస్తున్న యువనేత నారా లోకేష్ ఇలాంటి ఎన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని అన్నారు.

# వసతి గృహాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం...




**ఆదర్శ వసతి గృహంగా బాలికల హాస్టల్ ... ఎమ్మెల్యే బొజ్జల, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్...**

శ్రీకాళహస్తి, జనవరి 22 మనం న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అన్ని హాస్టళ్ల సమస్యలను పరిష్కరించి ఆదర్శంగా తీర్చి దిద్దుతామని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎస్సి బాలికల వసతి గృహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల రోజుల క్రితం వసతి గృహాన్ని పరిశీలించగా అధ్వానంగా ఉందని, రెండు నెలల్లో సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. అయితే నెల రోజుల్లోనే పనులు పూర్తికావడం సంతోషంగా ఉందన్నారు. అంతేగాకుండా ఈ వసతి గృహాన్ని జిల్లాలోనే ఆదర్శంగా తయారు చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ సహకారంతో మరిన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచన మేరకు ఇంటర్నెట్, గేమ్స్, సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. తిరుపతి జిల్లాలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని వాటి %% యజమానుల సహకారంతో అన్ని హాస్టల్లో వసతులు కల్పిస్తామని వివరించారు. వసతి గృహాల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కూడా నిధులను మంజూరు చేసిందని, సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, బషీర్, బిజెపి నాయకుడు అమర్నాథ్, స్థానిక ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...




## కీటకాల ద్వారా సంక్రమించే వ్యాధులపై అంతర్జాతీయ సెమినార్

తిరుపతి జనవరి 22 మనం న్యూస్ : కీటకాల ద్వారా సంక్రమించే వ్యాధులపై అంతర్జాతీయ సెమినార్ చెన్నై సవితా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నీకల్ సైన్సెస్ (సీమాట్స్) లో నిర్వహించామని తెలిపారు . ఈ కార్యక్రమాన్ని ఇండియన్ చాప్టర్ ఫార్ వెక్టర్ ఏంకాలజీ, అకాడమీ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఎంటమాలజీల సంయుక్త నిర్వహణలో జరిగింది. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఈ వ్యాధి నివారణలో ఎంకమాలజీ వైద్య నిపుణుల పాత్ర కీలకమని అభిప్రాయ పడ్డారు. అయితే వారి పాత్ర పరిమితంగా ఉందని తెలిపారు. ఎంకమాలజీ నిపుణుల సంఖ్య పెరగాల్సి ఉందన్నారు. సీమాట్స్ వ్యవస్థాపకుడు, చాన్స్ లర్ డాక్టర్ ఎన్ ఎం వీరయ్యన్ మాట్లాడుతూ భారత దేశం లోని దంత వైద్య కళాశాలల్లో ప్రధమ స్థాయికి చేరుకుందని, అయితే తరువాత ఏడాది మూడవ స్థానంలో నిలిచిందని అన్నారు. తిరిగి మొదటి స్థానం చేరుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ పాల్ యాదవ్, దీపక్ నెల్లస్వామి, నార్బర్ట్ బెకర్, షీజా వర్గీస్, ముత్తుస్వామి తదితరులు పాల్గొన్నారు.



## హథిరాంజీ మఠాన్ని సందర్శించిన ఎమ్మెల్యే


తిరుపతి : హథిరాంజీ మఠాన్ని బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సంధర్శించారం 120 ఏళ్ళ కిందట బిల్డింగ్ ను నిర్మించినట్లు ఇంజినీరింగ్ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మఠం బిల్డింగ్ పటిష్టత పై నిపుణాలు ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు నరసింహ యాదవ్, రాజా రెడ్డి, వరప్రసాద్, కార్పొరేటర్లు నరసింహాచ్చారి, ఆర్సీ మునికృష్ణ, నైనార్ శ్రీనివాస్, సునీల్ చక్రవర్తి, కోదండ, సుధా, కేఎంకే లోకేష్, మహేష్ యాదవ్ తదితరులు.



## టిటిడికి విరాళంగా మరో కియోస్క్ యంత్రం

తిరుపతి(టీటీడి),జనవరి22,మనం న్యూస్:తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి ఆలయానికి బుధవారం సాయంత్రంకియోస్క్ యంత్రాన్ని ఎస్ బి ఐ విరాళంగా అందించింది. క్యూ ఆర్ కోడ్ యంత్రంతో యూపిఐ మోడ్ లో రూ. లక్ష వరకు భక్తులు విరాళంగా అందజేయవచ్చు. ఇప్పటికే ఎస్ బి ఐ 5 కియోస్క్ యంత్రాలను అందించగా, వాటిని తిరుమల, తిరుపతి, దేవుని కడపలలో టిటిడి వినియోగిస్తోంది.

ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో మునికృష్ణ రెడ్డి, ఎస్ బి ఐ డిజిఎం శ్రీమతి లేఖా మీనన్, ఆర్ ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## రాకేష్ చౌదరి కుటుంబానికి రూ.10 లక్షల చెక్కును అటవీ శాఖ అధికారులతో కలిసి పులివర్తి సుధా రెడ్డి పంపిణీ.

చంద్రగిరి ,జనవరి 22 మనం న్యూస్ : చంద్రగిరి మండలం పరిధిలోని మామిడి మానుగడ్డ గ్రామానికి చెందిన కందులవారి పల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి ఏనుగుల దాడిలో మృతి చెందడం జరిగింది. రాకేష్ చౌదరి మృతి చెందిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి మరియు ఫారెస్ట్ మినిస్టర్ దృష్టికి తీసుకువెళ్లిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారు. దానిలో భాగంగా ఈ రోజు(బుధవారం ) కందులవారి పల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి స్వగ్రామం మామిడి మానుగడ్డ కు ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధా రెడ్డి మరియు ఫారెస్ట్ అధికారులు కలసి రాకేష్ చౌదరి కుటుంబానికి 10 లక్షల రూపాయలు చెక్కును ఆడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### తొక్కిసలాటకు అవకాశం ఇవ్వం...

# భక్తులందరూ వివిపిలే.. అరగంటలో అందరికీ దర్శనం..



శ్రీకాళహస్తి, జనవరి 22 మనం న్యూస్ వైకుంఠ ఏకాదశి సందర్భంగా టికెట్లు జారీ చేసే సమయంలో తిరుపతిలో తొక్కిసలాట జరిగిన సంఘటనలు శ్రీకాళహస్తిలో జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో శివరాత్రి సమన్వయ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మహాశివరాత్రికి వచ్చే భక్తులందరూ వీఐపీలతో సమానమని, అందరికీ అరగంటలో దర్శనం చేయిస్తామన్నారు. పోలీసు బందోబస్తు భారీగా ఉంటుందని, డ్రోన్ కెమెరాలతో సమీక్ష చేస్తామని తెలిపారు. అంబులెన్సును అందుబాటులో ఉంచుతామని, క్యూలోని భక్తులకు మంచినీటిని అందిస్తామని తెలిపారు. ఫిబ్రవరిలో మరో సమీక్ష సమావేశం ఉంటుందని, ఒకరిద్దరు మంత్రులు కూడా సమావేశానికి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయానికి వచ్చిన భక్తులందరికీ మంచి దర్శనం చేయిస్తున్నట్లు తెలిపారు. వైసిపి హయాంలో జరిగినట్లుగా ఆలయంలో నేను, నా కుటుంబ సభ్యులు, నాయకులెవరూ కూర్చొని పెత్తనం చేసేది లేదని స్పష్టం చేశారు. మహిళా భక్తులకు జాకెట్, పసుపు, కుంకుమ అందిస్తామని, రాత్రి వరకు అన్నదానం చేస్తామని తెలిపారు. సమావేశంలో స్థానిక ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి, అదనపు ఎస్పీ, డిఎస్పి, మున్సిపల్ కమిషనర్ , వివిధ శాఖల అధికారులు, ఈవో బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బాలికలు ఆహ్లాదకర వాతావరణంలో చదువుకునేలా సాంఘిక సంక్షేమ

# కళాశాల బాలికల వసతి గృహంలో అన్ని మౌలిక వసతులు ఏర్పాట్లు

**బాలికలు నెలకు కాస్మొటిక్ చార్జీలు కింద రూ. 250 అందిస్తాం : జిల్లా కలెక్టరేట్ డా. ఎస్ వెంకటేశ్వర్**

**కార్పొరేట్ వసతి గృహాలకు దీటుగా ఆదర్శ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాలను తీర్చిదిద్దుతాం: శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**





శ్రీకాళహస్తి, జనవరి 22 : మనం న్యూస్ : బాలికలు ఆహ్లాదకర వాతావరణంలో చదువుకునేలా సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో అన్ని మౌలిక వసతులు ఏర్పాట్లు చేయడం జరిగిందని, బాలికలు బాగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని జిల్లా కలెక్టరేట్ డా. ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ ఈవో బాపిరెడ్డి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి,

జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య తో కలిసి వసతి గృహాలును తనిఖీ చేశారు. అనంతరం వసతి గృహంలోని మరుగుదొడ్లు, డైనింగ్ తదితర పరిసరాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈరోజు శ్రీకాళహస్తి పట్టణంలో సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహం ను గత నెల గౌరవ శాసనసభ్యులు తనిఖీ చేసినప్పుడు అక్కడ పరిస్థితులు చాలా ధయనీయంగా ఉన్నాయని, తను సొంతంగా పనులు ప్రారంభించి అక్కడ ఉన్న విద్యార్థులకు 48 రోజులలో వసతి గృహంలో ఉన్నటువంటి టాయిలెట్స్, రూమ్స్, కిచెన్ , అన్నింటిని సకల వసతులతో సమకూర్చి , అనుకున్న సమయం కంటే ముందుగానే పనులను పూర్తి చేశారని, విద్యార్థులందరినీ కూడా ప్రశాంత వాతావరణంలో చదువుకోవడానికి వీలు కల్పించారని అన్నారు. ఈ సందర్భంగా ఈ రోజున హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారికి కావలసినవి అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు కావలసినటువంటి కంప్యూటర్లు, బెడ్లు, వాష్ ఏరియా, 24 గంటల ఇంటర్నెట్ సదుపాయం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తిరుపతి జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులకు రూ.6 కోట్ల నిధులను మంజూరు చేసిందని అన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గారు శ్రీకాళహస్తిలోని ఒక సాంఘిక సంక్షేమ హాస్టల్ ని సకల వసతులతో కూడినటువంటి ఆదర్శ వసతి గృహం గా తీర్చిదిద్దారని, జిల్లాలోని మిగిలిన వసతి గృహాలను కూడా ఇదే తరహాలో చేసే విధంగా ఒక కార్యాచరణ మొదలు పెడతామని అన్నారు. సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహము ను ఆదర్శ వసతి గృహంల తీర్చిదిద్దిన శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకాళహస్తిలో నేను ఒక నెల కిందట సాంఘిక సంక్షేమ బాలికల వసతి నీ తనిఖీ చేయగా ఒకప్పుడు అత్యంత దయనీయంగా ఉండేదని.. రెండు నెలలు లోపు హాస్టల్ లోని మౌలిక వసతులను చక్కదిద్దాలని ఆదేశించగా నిర్దేశించిన సమయం కంటే ఒక నెల ముందుగానే వసతి గృహం ను అన్ని వసతులతో తీర్చిదిద్దారని నేడు కలెక్టర్ గారిని ఆహ్వానించి వారిచే వసతి గృహం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ గారు వసతి గృహం ను సందర్శించి ఆంధ్రప్రదేశ్ లోనే అన్ని అత్యధిక వసతులతో కూడిన కంప్యూటర్లు, బెడ్లు, ఆర్వో ప్లాంట్లు, వాషింగ్ ఏరియా, కిచెన్ ఏరియా వంటివి సమకూర్చి బెస్ట్ మోడల్ హాస్టల్గా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. శ్రీకాళహస్తిలో ఏడు హాస్టల్లో ఇదే స్థితిలో ఉన్నాయని, అందులో ఇప్పటికీ నాలుగు హాస్టల్లకు మరమ్మత్తులు చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన మూడు హాస్టళ్లను కూడా ఇదేవిధంగా మోడల్ హాస్టల్ గా తీర్చిదిద్దుతమని , రేపు జరగబోతున్న నారా లోకేష్ గారి జన్మదిన సందర్భంగా ఈ మోడల్ హాస్టల్ ను వారికి బహుమానంగా ఇస్తున్నానని తెలియజేశారు. గౌరవనీయులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులు మనందరిపై ఉండాలని శ్రీకాళహస్తిని అభివృద్ధి చేసే భాగ్యాన్ని నాకు ఇచ్చినందుకు, నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ శ్రీకాళహస్తి రూపురేఖల్ని మార్చి మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. విద్యార్థులు మాట్లాడుతూ .. వసతి గృహం దయచేసి స్థితిలో ఉందని, సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది పడే వాళ్ళమని ఈ విషయం ఎమ్మెల్యే గారికి తెలుపగా వెంటనే స్పందించి వసతి గృహమును రూపురేఖలు మార్చి ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించారని తెలిపారు. ఇంకా మరిన్ని వసతులు కల్పించమని విద్యార్థులు అడగగా జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే వెంటనే పనులు పూర్తి చేసి పూర్తి స్థాయిలోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ కళాశాల వసతి గృహం బాలికలు వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రికి రోడ్డు పనులు పూర్తయ్యేనా...?

**మరో నెల రోజుల్లో శివరాత్రి.... పూర్తికాని మట్టి తవ్వకం పనులు...**





శ్రీకాళహస్తి, జనవరి 22 మనం న్యూస్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆలయానికి మరింత శోభ తీసుకురావడానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు ప్రయత్నిస్తున్నారు. అయితే ఆ ప్రయత్నాలు మరింత ముందు ప్రారంభించి ఉంటే బాగుండేది. భిక్షాల గాలిగోపురం నుంచి సన్నిధివీధి మీదుగా టూరిస్టు బస్టాండ్ వరకు 40 అడుగుల రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. రోడ్డు నిర్మాణం వల్ల ఎదురయ్యే ఆటంకాలపై ముందుగా పరిశీలించలేదు. 2010లో పాత గోపురం కూలిపోయిన సందర్భంగా నష్ట పరిహారం కోరుతున్న బాధితుడు పనులకు ఆటంకం కల్పించారు. అదేవిధంగా సన్నిధి వీధిలో ఒక హోటల్ యజమాని కూడా మాస్టర్ ప్లాన్ కు సహకరించడం లేదు. ఎక్కువ నష్ట పరిహారం కోరుతున్నారు. దేవస్థానంకు సంబంధించిన దుకాణాల సముదాయాన్ని మాత్రం తొలగించారు. మట్టి పనులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. విద్యుత్తు స్తంభాల మార్పు ఇంకా పూర్తి కాలేదు. విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి తీగలు ఏర్పాటు చేయాలి. మధ్యలో డివైడర్లను నిర్మించాలి. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. నెల రోజుల్లోపు ఈ పనులను పూర్తి చేయాలి. లేకుంటే మహాశివరాత్రికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తప్పవు. వాహనాల రాకపోకలను నిషేధించవచ్చు. భక్తుల రాకపోకలను నిషేధించడానికి వీలు లేదు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల లోపు పనులను పూర్తి చేస్తామని ఈఈ మురళీధర్ రెడ్డి అంటున్నారు.

# చెత్త బుట్టలు వినియోగించండి - నగర శుభ్రతకు సహకరించండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని దుకాణ, వాణిజ్య సముదాయాల్లోను, గృహాల లోని వారందరూ తప్పకుండా చెత్త బుట్టలను వినియోగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరంలోని రాయల్ నగర్, మారుతి నగర్, రైతు బజారు, ఎమ్మార్ పల్లి కూడలి, వెస్ట్ చర్చి తదితర ప్రాంతాల్లో బుధవారం ఉదయం కమిషనర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాల వద్ద చెత్త రోడ్లపైనే వేస్తుండడం చూసి మందలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తాము తనిఖీ చేసిన పలు ప్రాంతాల్లోని దుకాణదారులు చెత్త బుట్టలు వినియోగించకుండా, చెత్తను కవర్లలో వేసి కాలువల్లో పడేస్తున్నారని అన్నారు. ఇలా చేయడం వలన కాలువల్లో చెత్త పేరుకుపోయి మురుగు నీరు రోడ్లపైకి వచ్చి అపరిశుభ్రంగా తయారవుతుందని అన్నారు. ప్రజలు, దుకాణదారులు చెత్త బుట్టలు వినియోగించి మీ వద్దకు వచ్చే మా సిబ్బందికి చెత్త అందించి నగరం శుభ్రంగా ఉండేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. నగరంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పరిశుభ్రతకు సహకరించాలని అన్నారు. కాలువల్లో చెత్త తొలగించి అక్కడే వేస్తున్నారని పిర్యాదులు వస్తున్నాయని, ఆ చెత్తను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. రైతు బజారు వద్ద పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్డుపైన వ్యాపారాలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాయల్ నగర్ లోని తుడా పార్కును పరిశీలించి శుభ్రంగా ఉంచాలని, ఆట పరికరాలు మరమ్మత్తులు చేయించాలని తుడ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, తుడ ఈఈ రవీంద్ర, డి.ఈ.లు, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శ్రీనాథ్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# ఘనంగా కాపిరెడ్డి నాదముని రెడ్డి జన్మదిన వేడుకలు


**పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన వెంకటాపురం యువత**





రేణిగుంట జనవరి 22,2025 మనం ప్రతినిధి : రేణిగుంట మండలం వెంకటాపురం గ్రామపంచాయతీ టిడిపి కమిటీ అధ్యక్షుడు కాపిరెడ్డి నాదమునీ రెడ్డి జన్మదిన వేడుకలను వెంకటాపురం యువత అంగరంగ వైభవంగా నిర్వహించారు సుమారు 50 మంది యువతతో చందు రెడ్డి కేక్ ను ఏర్పాటు చేసి తమ నాయకుడు కాపిరెడ్డి నాదముని రెడ్డి చే కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు వెంకటాపురం పంచాయతీలోని యువతకి ఎటువంటి సహాయ సహకారాలు అందించాలన్న ముందుండే గొప్ప మనసున్న మహారాజు వారన్నారు ఇలాగే మా పంచాయతీ కృషి కోసం నిరంతరం ముందుకు సాగాలని ఆ దేవుడు దీవెనలు ఆయనపై నిండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు

ఈ కార్యక్రమంలో వెంకటాపురం యువత, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు



## సైన్స్, మ్యాథ్స్ ఒలింపియాడ్ లో ... ది స్కూల్ విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తి జనవరి 22 మనం న్యూస్: ఢిల్లీ వారిచే గత నెలలో నిర్వహించిన జాతీయ స్థాయి సైన్స్ మరియు మ్యాథ్స్ ఒలింపియాడ్ పోటీ పరీక్షల్లో తమ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారని కరస్పాండెంట్ జనార్ధన్ రావు జె.పవార్ తెలిపారు. బుధవారం విద్యార్థులను అభినందిస్తూ, విజ్ఞాన శాస్త్రం, గణిత శాస్త్రం పై పట్టుసాధించడం కోసం జాతీయ స్థాయి పోటీ పరీక్షలు ఎంత గానో ఉపయోగపడుతాయి అని అన్నారు. సైన్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో 153 మందికి గాను 34 మంది రెండవ స్థాయికి అర్హత సాధించారన్నారు. అలాగే మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షలో 112 మందికి 30 మంది రెండవ స్థాయికి అర్హత సాధించారని వివరించారు. ఫిబ్రవరి నెలలో తిరుపతిలో జరిగే రెండవ స్థాయి అర్హత పరీక్షకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మిస్ట్రెస్ పి.విశాల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పురస్కారాలు అందుకున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు.




పీలేరు మనం న్యూస్: ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన నలుగురు వ్యక్తులు జాతీయస్థాయి పురస్కారాలను అందుకున్నారు.వీరిలో చిత్తూరుజిల్లా, పెనుమూరు మండలం, పెనుమూరు గ్రామానికి చెందిన చింతా రుక్మాంగద రావుకు జ్యోతిష్య సామ్రాట్ బిరుదును,అన్నమయ్య జిల్లా,పీలేరుకుచెందిన అంతర్జాతీయబహుభాషా నాటక,సినీరంగ కళాకారుడు ఖాదర్ బాష షేక్ 2025 సంవత్సరానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేషనల్ ఐకాన్ అవార్డు, పీలేరుమండలంలోని రేగళ్ళు గ్రామానికిచెందిన సామాజికసేవాకార్యకర్త షామీర్ సాహెబ్ భారతదేశ మొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయిని,షేక్ ఫాతిమా జాతీయ ఐకాన్ అవార్డు,తిరుపతిజిల్లా, తిరుపతికిచెందిన డాక్టర్ సోము ఉమాపతికి సినీ గేయరచయిత వేటూరి సుందర్రామూర్తి జాతీయ ఐకాన్అవార్డుప్రధానం చేశారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ పంచమవార్షికోత్సవం, సావిత్రిబాయి పూలే 194వ జయంతి పురస్కరించుకుని హైదరాబాద్ రవీంద్ర భారతి ప్రధానరంగ వేదికపైఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వివిధ రంగాల్లో నిష్ణాతులై, సమాజానికి ఉపయోగపడుతున్న సుమారు 60 మంది ప్రముఖులనుసంస్థ గుర్తించివారుచేస్తున్నసేవా రంగాలను అనుసరించి, వేర్వేరు పురస్కారాలతో వీరిని సత్కరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్, అతిథులుగాప్రముఖ న్యూమరాలజీ, ఆస్ట్రాలజిస్ట్ దైవజ్ఞ శర్మ, డాక్టర్ రఘు అరకపూడి, న్యాయవాది రవి ప్రకాష్, సినిమాటీవీ కళాకారిణి జ్యోతి స్వరూప్, 'మా' అసోసియేషన్ ఈసి సభ్యులు మాణిక్ రావు, లీగల్ అడ్వైజర్ జ్యోతి, సినీ దర్శకులు గుర్రపు విజయ్ కుమార్, తెలంగాణ ఉద్యమ నాయకురాలు కారిణి సాజిదా సికిందర్, అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ చేతుల మీదుగా పురస్కారాల ప్రధానం చేస్తూ, జ్ఞాపిక, ధృవపత్రం, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాత రజని లీజు, సామాజిక సేవా కార్యకర్తలు, కళాకారులు, విద్య, వైద్య రంగాల ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను విజయవంతం చేద్దాం

పుంగనూరు జనవరి 23 మనం న్యూస్ : రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను విజయవంతం చేద్దామని ఆ పార్టీ నేతలు పిలుపునిచ్చారు బుధవారం స్థానికంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సభ్యత్వ నమోదు విషయంలో తెలుగుదేశం పార్టీని దేశంలోనే అగ్రగామిగా ఉంచిన మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పుంగనూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పుంగనూరు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు


## ప్రభుత్వ సబ్సిడీతో సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి దరఖాస్తులు ఆహ్వానం

**కమిషనర్ ఎన్.మౌర్య**



తిరుపతి నగరంలో సొంత స్థలం కలిగి ఉండి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి తిరుపతి నగరంలో అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తిరుపతి నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరంలో సొంత స్థలం కలిగి ఉండి %ూహీ౫% 2.0 పథకం కింద ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా 2 లక్షల 50 వేల ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి ఆసక్తి ఉన్న లబ్ధిదారులు మీ దగ్గరలో ఉన్న సంబంధిత వార్డు సచివాలయం లో అమెనిటి సెక్రెటరిని కలసి, లబ్ధిదారుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, పాన్ కార్డు, కులం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, ల్యాండ్ డాక్యుమెంట్స్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ తదితర పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి కృషి చేస్తాము



వెదురు కుప్పం. మనం న్యూస్ జనవరి 22 : గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మిని సన్మానించిన నాయకులు నూతనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లాస్థాయి వివిధ హోదాలలో పదవులు దక్కిన వెదురు కుప్పం మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి హేమ్ సుందర్ రెడ్డి, బట్టే సుబ్రమణ్యం, రామయ్య పూలమాల పుష్పగుచ్ఛంతో సన్మానించారు. పార్టీని బలోపేతం చేయడంలో ప్రత్యేక కృషి చేస్తామని కృపా లక్ష్మికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, గణపతి రెడ్డి, శివాజీ, సర్పంచ్ గోవిందయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గుడి.. అభివృద్ధి..బొజ్జల.. కుటుంబానికే సాధ్యం

**నాడు గోపాలన్న - నేడు సుధీర్ అన్న**



శ్రీకాళహస్తి జనవరి 22 మనం న్యూస్:దీప - దూప నైవేద్యంకు నోచుకోని విభూదీశ్వరుని కోటీశ్వరునిగా మార్చిన మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి అయితే ఆసియా ఖండంలోనే ప్రథమ శివాలయం అయిన గుడి మల్లం శ్రీ పరశురామేశ్వరాలయంను అభివృద్ధి చేయడానికి మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి తనయుడు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తూ వున్నారు. 1987 లో దేవస్థానం చైర్మన్ గా, ఆ తర్వాత ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి శ్రీకాళహస్తి దేవస్థానంలో రాహు, కేతు పూజలను ప్రవేశ పెట్టి ఆలయం ఆదాయం ఘనీయంగా పెంచారు. అంతే కాకుండా ఆలయం అనుబంధ అలాయాల అభివృద్ధికి కృషి చేశారనడంలో ఎలాంటి సందేహం లేదు. తండ్రి చూపిన బాటలో పయనిస్తూ వున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఏర్పేడు మండలంలోని ఒకప్పటి గుడి పల్లం అనే గుడి మల్లంలో వెలసిన శ్రీ పరశు రామేశ్వర దేవస్థానం అభివృద్ధికి ప్రణాళికలు రూపందించడమే కాకుండా కార్యరూపం దాల్చేలా చర్యలు చేపట్టారు. అందులో భాగంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి సురేష్ గోపీకి గుడిమల్లం ఆలయం ప్రాశథ్యం వివరించి ఎకో టూరిజం పథకం కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. అందుకు కేంద్ర సహాయ మంత్రి సురేష్ గోపీ కూడా సానుకూలంగా స్పందించి గుడి మల్లం ఆలయాభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు తిరుపతి ఎయిర్ పోర్టు కూడా రేణిగుంట మండలంలో ఉండడంతో దేశ విదేశాల్లోని భక్తులను గుడిమల్లం ఆలయానికి తీసుకురావడానికి విస్తృత ప్రచారం చేయనున్నారు. ఈ విషయాలను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్వయంగా వెల్లడించడం తెలిసిందే. అయితే అటు తిరుపతి, ఇటు శ్రీకాళహస్థి నుంచి భక్తులుకు గుడి మల్లం వెళ్లే రోడ్లు అభివృద్ధి చేయాల్సి వుంది. అదే విధంగా శ్రీకాళహస్తి, తొండమనాడు, బత్తినయ్య కోనలోని శ్రీ బత్తినయ్య స్వామి, స్కందాదు ( కందాడు )లోని స్కందేశ్వరాలయం, చెల్లూరు సదా సివేశ్వరాలయం, సదా శివ ప్రాజెక్ట్ వంటి సందర్శనీయ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాల్సి వుంది. ఈ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను మెరుగు పరచ్చాల్సి వుంది.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా పిబ్రవరి 21 నుండి మార్చి 6 వరకు జరుగు వివిధ కార్యక్రమాల వివరాలు



శ్రీకాళహస్తి జనవరి 22 మనం న్యూస్: మొదటి రోజు 21 తేదీన శుక్రవారం శ్రీకన్నప్ప ద్వజారోహణం, అంకురార్పణ రెండవ రోజు 22 తేదీన శనివారం (దేవరాత్రి) శ్రీస్వామి వారి ద్వజారోహణం , అంబారి ఉత్సవం మూడవ రోజు తేది 23 న (భూత రాత్రి) ఆదివారం 2 వ తిరునాళ్ళు భూత శు కువారం నాల్గవ రోజు తేది 24 న (గాంధర్వ రాత్రి) సోమవారం 3 వ తిరునాళ్ళు (రావణబ్రహ్మ వాహనము )ఐదవ రోజు తేది 25న ( నాగ రాత్రి) మంగళవారం నాలుగవ తిరునాళ్లు (శేష వాహనము) ఆరవ రోజు తేది 26 న (మహా శివరాత్రి) బుధవారం మహాశివరాత్రి నందిసేవ (రాత్రికి



లింగోద్భవము) ఏడవ రోజు తేది 27న (బ్రహ్మ రాత్రి) గురువారం రథోత్సవం (ఉదయం) తెపోత్సవం (రాత్రి) ఎనిమిదవ రోజు తేది 28 న (స్కంద రాత్రి) శుక్రవారం శ్రీవార్ల కళ్యాణోత్సవం తొమ్మిదవ రోజు తేది మార్చి 1 న (ఆనంద రాత్రి) శనివారం శ్రీసభాపతి కల్యాణం పదవ రోజు తేది 2 న (ఋషి రాత్రి) అదివారం కైలాస గిరి ప్రదక్షిణ (కొండ చుట్టు) పదకొండవ రోజు తేది 3 న (దేవ రాత్రి) సోమవారం తీర్థవారి ద్వజావరోహణం పన్నెండవ రోజు తేది 4 న మంగళవారం పుర వీధుల పల్లకీ సేవ పదమూడవ రోజు తేది 5 న (మోహ రాత్రి) బుధ వారం ఏకాంత సేవ పదనాల్గవ రోజు తేది 6 గురువారం శాంతి అభిషేకం, నిత్య ఉత్సవం ఆరంభము సుప్రభాత సేవ ప్రారంభము కానుంది

## శివుని దర్శించుకున్న ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాసులు.



శ్రీకాళహస్తి, జనవరి 22,మనం న్యూస్. రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు బుధవారం శివుని దర్శించుకున్నారు.దేవస్థానం దక్షిణ గోపురం వద్ద ఆయనకు తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం సుబ్బయ్య స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేశారు.దర్శనం అనంతరం మృత్యుంజయ స్వామి వద్ద ఆలయ పండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవారి తీర్థ ప్రసాదాలు జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీఎస్టీ సెల్ అధ్యక్షులు వెర్రి రమేష్ మరియు శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వజ్రం కిషోర్ మరియు తిరుపతి జిల్లా ఎస్టీ విద్యార్థుల సంఘం నాయకుడు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 23న ముగియనున్న అధ్యయనోత్సవాలు

తిరుమల,జనవరి22,మనం న్యూస్: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో జరుగుతున్న అధ్యయనోత్సవాలు జనవరి 23వ తేదీ ముగియనున్నాయి. గత ఏడాది డిసెంబరు 30న ప్రారంభమైన అధ్యయనోత్సవాలు 25 రోజుల పాటు జరుగుతాయి.ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశు రాలను శ్రీ వైష్ణవ జీయంగార్లు ప్రతి రోజు గోష్ఠిగానం ద్వారా స్వామివారికి నివేదిస్తున్నారు. ఈ 25 రోజుల్లో ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4 వేల పాశురాలను శ్రీవైష్ణవులు స్వామివారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో పారాయణం చేస్తున్నారు.కాగా అధ్యయనోత్సవాల్లో తొలి 11 రోజులను పగల్‌పత్తు అని, మిగిలిన 10 రోజులను రాపత్తు అని వ్యవహరిస్తారు. 22వ రోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వ రోజున రామానుజ నూత్రందాది, 24వ రోజున శ్రీ వరాహస్వామివారి సాత్తుమొర, 25వ రోజున తణ్ణీరముదు ఉత్సవంతో ఈ అధ్యయనోత్సవాలు ముగుస్తాయి.

## డిజిటల్ అరెస్టు ముసుగులో అమాయకుల్ని
# మోసం చేస్తున్న ముఠాను గుట్టు రట్టు చేసిన పోలీసులు

**ఒక ముద్దాయి అరెస్టు, 24.5 లక్షలు నగదు, రెండు సెల్ ఫోన్లు, రెండు ల్యాప్ టాప్స్ లు, ఒక కారు, 16 గ్రాములు బంగారు స్వాధీనం, ముద్దాయి అకౌంట్లో 26 లక్షల నగదు నిలుపుదల**





తిరుపతి,జనవరి 22,మనం న్యూస్:తిరుపతి జిల్లా ఇంచార్జ్ ఎస్పీ వి.యన్. మణికంఠ చందోలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం నందు కేసు వివరాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తిరుపతి నగరానికి చెందిన సీనియర్ సిటిజన్ సుమారు 65 సంవత్సరాలు వయసు కలిగిన మహిళ తన ఇంటిలో ఉండగా వాట్సఅప్ ద్వారా ఒక వీడియో కాల్ రాగా, అవతల వ్యక్తి తనను తాను ఢిల్లీ సిబిఐ అధికారులమని చెప్పి 200 కోట్లు మనీ ల్యాండరింగ్ కేసు జరిగిందని, బాధితురాలు పేరు మీద ఉన్న బ్యాంక్ అకౌంట్ ను చట్ట వ్యతిరే కార్యకలాపాలకు వినియోగిస్తూ లావాదేవీలు జరుపుతున్నారని అందువలన అరెస్ట్ చేస్తామని భయభ్రాంతులకు గురి చేసి, వివిధ అకౌంట్లకు ఆమె నగదు ట్రాన్స్ఫర్ చేస్తే వాటిని పరిశీలించి సదరు డబ్బులు మనీలాండరింగ్ కేసులో ఇన్వాల్వ్ కాకపోతే రిలీజ్ చేస్తామని మాయ మాటలు చెప్పి నమ్మించి ఆమె వద్ద నుంచి 2.5 కోట్లు నగదును వివిధ అకౌంట్లో జమ చేసుకోవడం జరిగింది.

తరువాత వారు స్పందించకపోవడంతో సదరు మహిళ 13-01-2025 తేదీన తిరుపతి జిల్లా వెస్ట్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగా సదరు పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కేసు దర్యాప్తులో బాగంగా జిల్లా ఎస్పి కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకోని తిరుపతి సైబర్ క్రైమ్ టీం మరియు వెస్ట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కేసును దర్యాప్తు చేపట్టి ముద్దాయి అకౌంట్లు లో ఉన్న 26 లక్షల నగదు లావాదేవీలను నిలుపుదల చేశారు, ప్రధాన ముద్దాయి మరియు ఇతర సభ్యుల కొరకు క్రైం పోలీసు వారితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తీవ్రమైన గాలింపు కొనసాగుతుంది. ఇతనికి సహకరించిన ప్రధాన ముద్దాయి కి అన్న అయిన పాలకొల్లు అరుణ్ వినయ్ కుమార్ రాజమండ్రి కి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకోని అతని వద్ద నుండి 24.5 లక్షల నగదు, ఒక %శఖఎ% 700 కారు, రెండు సెల్ ఫోన్లు, రెండు ల్యాప్ టాప్లు, 16 గ్రాములు బంగారు, నేరం చేయడానికి సాంకేతికంగా ఉపయోగించిన పరికరాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మనకు తెలియని నెంబర్ నుండి వాట్సప్ వీడియో కాల్ వస్తె ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందించకూడదని అవసరమైన సమయంలో సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా 112 లేదా తిరుపతి పోలీసు వారి వాట్స్ అప్ నెంబర్ 80999 99977 లకు కూడా ఫోన్ చేసి ప్రజలు సహాయం పొందవచ్చునని జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు తెలిపారు.

ఈ కేసు లో ప్రతిభ కనబరిచిన వెస్ట్ సిఐ మురళీ మోహన్, సైబర్ క్రైమ్ సిఐ వినోద్ కుమార్, క్రైం సిఐ ప్రకాష్ కుమార్, ఎస్ఐ లు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించి రివార్డ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకట్రావు పరిపాలన, తిరుపతి డి.యస్.పి వెంకటనారాయణ, సి.ఐ మురళి మోహన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి నగర అభివృద్ధికి కలసికట్టుగా పనిచేద్దాం.

**అభివృద్ధి నిధులు మంజూరు చేయిస్తా - ఎమ్మెల్యే ఆరణి.**



తిరుపతి నగర అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం అధికప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్మార్ట్ సిటీ పనుల పూర్తికి రాష్ట్ర వాటా కింద రావాల్సిన నిధులను వీలైనంత త్వరగా ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. బుధవారం స్మార్ట్ సిటీ, తుడా లో అభివృద్ధి పనులపై మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సమీక్ష నిర్వహించారు.19 స్మార్ట్ సిటీ పనులు పెండింగ్ లో ఉండగా వీటి పూర్తి చేయడానికి నిధులు అవసరమని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.

తక్షణం 25 కోట్లు మంజూరు చేస్తే స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు పూర్తవుతాయని అధికారులు ఆయనకు తెలిపారు. గత ప్రభుత్వం స్మార్ట్ సిటీ పనులకు సంబంధించి కేంద్రం వాటాకు సమానంగా రాష్ట్ర వాటా ఇవ్వకుండా చేతులెత్తేయడంతో పనుల్లో జాప్యం చోటుచేసుకుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఎన్డీఏ కూటమి ఏర్పాటైన వెంటనే 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం పెండింగ్ లో ఉన్న రాష్ట్ర వాటాను చెల్లించడంతో మున్సిపల్ శాఖకు కేంద్రం నిధులు విడుదల చేసిందని ఆయన చెప్పారు. స్మార్ట్ సిటీ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రావాల్సిన నిధులపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఆయన చెప్పారు. శెట్టిపల్లి భూ సమస్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చొరవతో అతి త్వరలో పూర్తిగా పరిష్కారమౌతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో శెట్టిపల్లిని మున్సిపల్ కార్పోరేషన్ లో కలిపిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం శెట్టిపల్లి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తుడా పరిధిలోకి తిరిగి తీసుకొస్తోందని ఆయన చెప్పారు. తిరుపతి అభివృద్ధి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకుని నెలలో ఒక రోజు నగర అభివృద్ధిపై సమీక్షించి సమన్వయ లోపం లేకుండా చూస్తే బాగుంటుందని ఆయన అధికారులు సూచించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ తో పార్కులు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. రాయలచెరువు రోడ్డు రైతు బజార్ ను ఆనుకుని నిర్మిస్తున్న తుడా టవర్స్ ను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, తుడ సెక్రటరీ వెంకటనారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్లు కృష్ణారెడ్డి, శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జి.ఎం.చంద్రమౌళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, తిరుపతి నగరపాలక సంస్థ, తుడా ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాటం

**మదనపల్లి ప్రభుత్వాసుపత్రిని ప్రైవేట్ పరం చేస్తే సహించేది లేదు**


**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ హెచ్చరిక**



మదనపల్లె, జనవరి 22, మనం న్యూస్ : నిరుపేదల ఆరోగ్యంతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని,మదనపల్లి ధర్మాస్పత్రిని ప్రైవేట్ పరం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు.మదనపల్లి జిల్లా ఆసుపత్రిని ప్రైవేట్ పరం చేయకూడదని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ఆసుపత్రి ఎదుట అఖిలపక్ష పార్టీలతో కలిసి సామూహిక దీక్షలు చేపట్టారు.ఈ దీక్షకు బుధవారం షేక్ రెడ్డి సాహెబ్ బుధవారం సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన మదనపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.ప్రతిరోజు 1200 నుండి 1500 మంది పేద ప్రజలు వైద్యం చేయించుకోవడానికి ఇక్కడికి వస్తుంటారన్నారు.ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోలేక ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న పేదలకు ఉచిత వైద్యం దూరం చేసే నిర్ణయాలు మంచిది కాదన్నారు.పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యనిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం,అందుకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తోందని,అదేవిధానాన్ని ఏపీలోనూ అమలు చేయాలని చూస్తోందని,టిడిపి జనసేన నాయకులు దీనిని గ్రహించాలని సూచించారు.విశాఖ ఉక్కుకు రూ.11,404 కేటాయించామని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వం,గతంలో కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉక్కు పరిరక్షణకు చేసిన పోరాటాలు,కేటాయించిన నిధులను మర్చిపోయినట్లు ఉందని విమర్శించారు.ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ పరం చేయాలని చూస్తే సహించేది లేదని,అఖిలపక్ష పార్టీలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ఏపీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం..

**గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక...**



ఎస్ ఆర్ పురం జనవరి 22 (మనం న్యూస్)..వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఉద్యమాలు నిర్వహిస్తుందని రాష్ట్ర నాయకులు కవరికుంట్ల జయరాజ్ జిల్లా ఎన్నికల అధికారి చల్లా జయచంద్ర, జిల్లా నాయకులు బాలసుబ్రమణ్యం తెలిపారు. బుధవారం కార్వేటినగరం మండల కేంద్రంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరులో ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమ నిధికి నిధులు కేటాయించాలని అక్రిడేషన్ కార్డు మంజూరులో సరళ తరంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులో పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. తమిళనాడు ప్రభుత్వం అమలు చేసిన విధంగా జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యాన్ని 15000 రూపాయలు ఇవ్వాలని కోరారు జర్నలిస్టులపై పెరుగుతున్న దాడుల నేపథ్యంలో ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని కోరారు జర్నలిస్టుల సంక్షేమం కోసం అందరూ ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి చల్లా జయచంద్ర నియోజకవర్గ కమిటీకి ఎన్నికలు నిర్వహించారు. సభ్యులు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీని రాష్ట్ర నాయకత్వం ప్రత్యేకంగా అభినందించింది..ఏపీడబ్ల్యూజేఎఫ్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ కమిటీ

అధ్యక్షులు బి మోహన్ దాస్ మహా న్యూస్ టీవీ , వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం మునికృష్ణ సుమన్ టీవీ, ఉపాధ్యక్షుడులుగా మోహన్ రెడ్డి ప్రజాశక్తి, శరవణ కుమార్ వార్త, ప్రధాన కార్యదర్శిగా దేవరాజులు, ఆంధ్రప్రభ, ఆర్గనైజం కార్యదర్శిగా ఏం సుబ్రహ్మణ్యం సాక్షి టీవీ, సహయ కార్యదర్శులు మహేంద్ర సూర్య, కే సుధాకర్ ప్రజాశక్తి, కోశాధికారి రూప్ చంద్రారెడ్డి ఆంధ్రప్రభ, సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా నాయకత్వం అభినందించింది...

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమన్వయం తో విజయవంతం చేయండి.

**భక్తులకు వసతులు, దర్శనం ఏర్పాట్లు విషయం లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి.**

**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్.**



శ్రీకాళహస్తి, జనవరి 22,మనం న్యూస్. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు అధికారులు, సిబ్బంది సమన్వయం తో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం శ్రీకాళహస్తీశ్వరు ని మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించడం పై అన్ని శాఖల అధికారులతో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సమీక్షించారు. ఈ ఏడాది మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు 10 లక్షలు పైగా భక్తులు వస్తారని, అందుకు అనుగుణంగా ఏర్పాటులో జరుగుతాయని ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని, భక్తులకు ఆన్లైన్ టికెట్లు అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు విచ్చేసి శాఖల వారీగా బ్రహ్మోత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. గతంలో ఆయా శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, ఈ ఏడాది ఎలాంటి ఏర్పాట్లు చేయబోతున్నారో వివరించారు.

దేవస్థానం తో సమన్వయం తో చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్ వెంకటేశ్వర్లు దిశానిర్దేశం చేశారు. ఎక్కడ కూడా చిన్న లోటు పాట్లు కు తావు ఇవ్వకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు.

తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాశివరాత్రి ఫిబ్రవరి 21 నుంచి 14 రోజులపాటు జరుగుతాయని బ్రహ్మోత్సవాలకు సుమారు పది లక్షల మంది భక్తులు వస్తారన్న అంచనాతో అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖలను సమన్వయం చేసి వారి వారి శాఖ పరంగా చేయాల్సిన పనులను బాధ్యతాయుతంగా చేసేలా చేస్తున్నామన్నారు. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయకుండా తాగునీరు టాయిలెట్లు బస వసతి సౌకర్యం రవాణా అన్ని అంశాల్లోనూ తగు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఏడాది భక్తులు దర్శనానికి ఆన్లైన్లో కూడా టికెట్లు బుక్ చేసుకునే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే 16 కౌంటర్లు ద్వారా దర్శన టికెట్లు విక్రయాలు ఉంటాయని తెలిపారు. శ్రీ కాళహస్తి ఆలయంతో పాటు గుడిమల్లం పురాతన పరమేశ్వర ఆలయంలోనూ మహాశివరాత్రి వైభవంగా జరిగేలా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో లాగా కాకుండా ప్రతి భక్తుడు స్వామివారిని దర్శించుకొని సంతృప్తికరంగా చెందే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బాపిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దళితసత్ర సాధన కొరకు అందరూ కలిసి రావాలి



రాజకీయ పార్టీలకు అతీతంగా దళితులంతా ఏకమై దళిత సత్రాన్ని సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాణిపాకం దళితసత్రం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విశ్రాంత సహాయ కమిషనర్ జి కేశవులు పిలుపునిచ్చారు. బుధవారం కాణిపాకంలో 14 గ్రామాల స్థానిక దళిత ఉభయ దారులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో దళితులకు కేటాయించిన సత్రాన్ని ఆలయానికి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆలయ అధికారులు 2000 సంవత్సరం నుండి దళితులకు ఇవ్వాల్సిన సత్రం మరింత కాలయాపన చేస్తున్నందుకు,దాన్ని అతి త్వరలో సాధన చేయడం కొరకు ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు అగరంపల్లి జడ్పీ హైస్కూల్ ఆవరణంలో కాణిపాకం దళిత సత్రం సేవాసమితి మరియు చంద్రప్రభ ఉభయదారుల ఆధ్వర్యంలో బహిరంగ మహాసభ నిర్వహించడానికి తలపెట్టినట్లు తెలిపారు. 14 గ్రామాల ప్రజలు, యువతీ యువకులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహేష్ స్వేరో కోరారు. ఈ కార్యక్రమం దళితుల హక్కుల కోసం జరుగుతున్నందున పార్టీలకు,ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్,పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావు,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,కాణిపాక ఈఓ పెంచల కిషోర్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 14గ్రామాలకు చెందిన చంద్రప్రభ ఉభయదారులు ,గ్రామ పెద్దలు,నాయకులతో పాటు మునీంద్రా,మాజీ సర్పంచ్,నటరాజ్,మాజీ ఎంపీటీసీ,చిరంజీవి, గుణ,మధు,ఎస్ సుబ్బయ్య, మునస్వామి,జలంధరయ్య, పార్థసారథి,ం ాముర్తి,ఎస్ మునస్వామి,జయరాం, గుర్రప్ప,హరి ప్రసాద్,ముని రాజులు, అమర్,వెంకటాద్రి, జయచంద్ర, రమేష్,సత్య, నరేష్,జ్యోతి,ప్రదీప్,మురగేశ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసం తోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు



తిరుపతి జనవరి 22 మనం న్యూస్ : చిన్ననాటి నుండి విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వం వికాసం పై అవగాహన ఉంటే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ , రేవతి ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ పోలీస్ రామ్మూర్తి అన్నారు. తిరుపతి సత్యనారాయణపురం ప్రభుత్వ జడ్పీ హైస్కూల్లో బుధవారం విద్యార్థిని విద్యార్థులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ తిరుపతి అధ్యక్షులు, రీజినల్ డైరెక్టర్, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ తహ సున్నీసా బేగం ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి అధ్యక్షతన వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్ననాటి నుండి విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన ఉండాలన్నారు. అప్పుడే వారి లక్ష్యాన్ని సాధించవచ్చునని చెప్పారు. ఆ దిశగా విద్యార్థిని విద్యార్థులు నేర్చుకోవాలని తెలియజేశారు. అనంతరం తహ సున్నీసా బేగం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు వ్యక్తిత్వ వికాసం పై ఆధారపడి ఉంటుందన్నారు. చిన్ననాటి నుండి మంచి చెడులను తెలుసుకుంటూ పిల్లలు ఎదగాలని సూచించారు. అప్పుడే తల్లిదండ్రులకు సమాజానికి రాష్ట్రానికి దేశానికి మంచి జరుగుతుందని అన్నారు . ప్రతి ఒక్కరికి వ్యక్తిత్వ వికాసం పై అవగాహన ఉండాలని ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ సంధ్యారాణి ఉపాధ్యాయుల బృందం శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రైనర్స్ నాదముని , ముఖేష్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తొండవాడ యన్టీఆర్ కాలనీకీ సీసి రోడ్లతో మహర్దశ...

**ఎన్టీఆర్ కాలనీకి ఎన్టీఆర్ పంచాయతీగా నామకరణం...**

**మొదటి విడతగా 12.82కోట్ల రూపాయలను మంజూరు చేయించిన ఎమ్మెల్యే పులివర్తి నాని...**

**కనీస సౌకర్యాలు లేని కాలనీలో వేగవంతంగా మౌలిక వసతుల కల్పన**

**సిసి రోడ్లకు పూజ చేసి, స్వయంగా రోడ్డు రోలర్ ని నడిపి తాను మాటల ఎమ్మెల్యే కాదని, చేతల ఎంయల్ఏ నంటూ భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే...**

**గత సంవత్సరం తొండవాడలో యువగళంలో యువ నాయకుడు ఇచ్చిన మాటకు నేడు కార్యరూపం...**

**మహిళా సంఘాలు, వీధి దీపాలు, సైడు కాలువలు, సిమెంట్ రోడ్లు, స్కూల్, అంగన్వాడీ, వేస్ట్ మేనేజ్మెంట్ లకు శ్రీకారం...**

**నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే...**





చంద్రగిరి, జనవరి 22 మనం న్యూస్:చంద్రగిరి నియోజకవర్గంలోని తొండవాడలో గత ప్రభుత్వం కాలనీ ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలను పట్టించుకున్న దాఖలాలు లేవు... అయితే యువ నాయకుడు ప్రస్తుత మంత్రి నారా లోకేష్ గతంలో తొండవాడ నందు నిర్వహించిన యువగళం సభలో తొండవాడ కాలనీ స్థితిగతులను తెలుసుకొని తాను అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తానని ఇచ్చిన హామీ నేడు కార్యరూపం దాల్చి తొండవాడ ఎన్టీఆర్ కాలనీకీ సీసీ రోడ్లతో మహర్దశను కల్పించారు. ఈ మేరకు ఎన్టీఆర్ కాలనీ నందు సిసి రోడ్లు డ్రైనేజ్ కాలువల ఏర్పాటుకు 12.82 కోట్ల రూపాయల ను మంజూరు చేయించి బుధవారం సాయంత్రం స్థానిక పనులకు ఎమ్మెల్యే పులివర్తి నాని భూమి పూజ చేశారు. అంతే కాక తాను మాటలు చెప్పి మరిచిపోయే ఎమ్మెల్యే ని కాదని చెప్పిన మాటలను చేతల రూపంలో చేసే ఎమ్మెల్యేని అంటూ స్వయంగా రోడ్డు రోలర్ని నడిపి కాలనీ వాసులకు నేనున్నానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ లను ఒప్పించి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించానని ఈ నిధులతో తొలి విడత పనులు శరవేగంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కాలనీ స్థితిగతులను చూపించడానికి గృహ శాఖామాత్యులు పార్థసారధిని తీసుకువచ్చానని తెలిపారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన మీ అందరి రుణం తీర్చుకోవటానికి అభివృద్ధికి సిలికారం చుట్టినట్లు తెలిపారు. తాను క్రమశిక్షణ కలిగిన టిడిపి పార్టీలో కింది స్థాయి నుంచి వచ్చానని, అందుకే ప్రజల కోసం,ప్రగతి కోసం పనిచేస్తున్నామన్నారు. ప్రస్తుతం మొదటి విడత పనులను ప్రారంభించామని మరికొన్ని రోజులలో రెండోవ విడత పనులకు శ్రీకారం చుట్టామన్నారు. తాను "అపరిచితుడు" కాదని అందరికీ పరిచితమైన వాడినన్నారు. అభివృద్ధి పనులకు అందరూ కలిసి రావాలని పిలుపు నిచ్చారు. మీ అందరి తోడ్పాటుతో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు సహకరించాలని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఎన్టీఆర్ కాలనీ అనే పేరును ఎన్టీఆర్ పంచాయతీగా పేరు మార్చాలని, మహిళా సంఘాలు, వీధి దీపాలు, డ్రైన్, సిమెంట్ రోడ్లు, స్కూల్, అంగన్వాడీ, వేస్ట్ మేనేజ్మెంట్ అభివృద్ధి కొరకు సహకరించాలని కలెక్టర్ ను కోరారు.

**జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్...**

తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ లో జెసిగా 8 నెలలపాటు ఇక్కడ పనిచేశాను. నేను ఈ కాలనీకి వచ్చినప్పుడు ప్రభుత్వం ఇంటి పట్టాలు మాత్రమే మంజూరు చేసి ఇల్లు కట్టడానికి,. త్రాగునీటికి, వీధిలైట్లకు సంబంధించి ఎటువంటి నిధులను కేటాయించలేదు. స్లమ్ ఏరియాగా మారుతుందేమోనని భయపడ్డాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయ సాధన కోసం తిరిగి కలెక్టర్ గా బాధ్యతలు ఇచ్చారు. ముఖ్యమంత్రి నారావారిపల్లెకే వచ్చినప్పుడు చంద్రగిరి నియోజకవర్గం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అభివృద్ధి చేయాలని తెలిపారని అన్నారు. జిల్లా కలెక్టర్ గా ఎనిమిది నియోజకవర్గాలను సమానంగా చూడాల్సిన బాధ్యత నాపై ఉన్నది. అయినప్పటికీ చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి పై నన్ను కలిసినప్పుడల్లా ఎమ్మెల్యే ఏదో ఒక అభివృద్ధి ప్రస్తావనతో తన వద్దకు వచ్చేవారని అందులో భాగంగానే ఈ కాలనీని అభివృద్ధి చేయాలని పట్టుబట్టడంతో ఐదు కోట్లు మంజూరు చేయాల్సి ఉండగా 12 కోట్ల 82 లక్షలు చంద్రగిరి ఎమ్మెల్యే సంకల్పంతోనే సాంక్షన్ చేయవలసి వచ్చిందని కలెక్టర్ తెలిపారు.

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపిన పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ వెంటనే స్పందించారు. ఎన్టీఆర్ కాలనీకి ఎన్టీఆర్ పంచాయతీ గా పేరు మార్చుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలు, వీధి దీపాలు, డ్రైన్, సిమెంట్ రోడ్లు, స్కూల్, అంగన్వాడీ, వేస్ట్ మేనేజ్మెంట్ ఎన్టీఆర్ పంచాయతీలో అభివృద్ధికి అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేసేందుకు పూర్తి సహకారం అందిస్తానని కలెక్టర్ ఎమ్మెల్యేకి తెలిపారు.

## 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను
# ఘనంగా నిర్వహిద్దాం: జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



తిరుపతిటౌన్,జనవరి22,మనం న్యూస్ : 76 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఘనంగా నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ డా .ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు.

బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరం నందు ఈ నెల 26 న నిర్వహించే 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి అధికారులతో జిల్లా కలెక్టర్ వర్చువల్ గా హాజరై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ డిఆర్ఓ నరసింహులు సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు హాజరావగా సమన్వయ సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మున్సిపల్ కమిషనర్ తిరుపతి శ్రీమతి మౌర్య పాల్గొన్నారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచిస్తూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈ నెల 26 న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని పూర్తిగా ఆర్డిఓ పర్యవేక్షించాలన్నారు, గ్రౌండ్ నందు పోలీస్ వారు బందోబస్తు, జెండా వందనం, ఓపెన్ టాప్ జీపు ఏర్పాటు, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, శానిటేషన్, లైటింగ్ తదితర ఏర్పాట్లు మునిసిపల్ కార్పొరేషన్, తుడా వారు చేపట్టాలని, సీటింగ్, ప్రింటింగ్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఇన్విటేషన్ ఏర్పాట్లను అర్బన్ తహశీల్దార్, మంచి పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు, వివిధ శాఖల నుండి ప్రగతి నివేదికల మేరకు స్పీచ్ నోట్స్ తయారీ డి ఐ పి ఆర్ ఓ చూడాలని, యాంకర్ ఏర్పాటు విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణ డిఈఓ ఐ అండ్ పిఆర్ సమన్వయంతో చేయాలని, ప్రథమ చికిత్స కేంద్రం మరియు అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను డి ఎం అండ్ హెచ్ ఓ, పారిశుద్ధ్యం, త్రాగునీరు వసతి ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్, నిరంతర విద్యుత్ ఎపి ఎస్ పి డి సి ఎల్ వారు చేపట్టాలని, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు తదితర ఏర్పాట్లు విధులు కేటాయించబడిన అధికారులు సక్రమంగా చేయాలన్నారు,

ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల పై స్టాల్స్ 11 మరియు 12 శకటాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాదాలకు నిలయంగా మారిన రేణిగుంట తిరుపతి రహదారి


రేణిగుంట జనవరి 22,2025 మనం ప్రతినిధి : రేణిగుంట పట్టణం నుండి తిరుపతికి వెళ్లే ఫ్లైఓవర్ రహదారి గుంతల మయంగా మారడంతో తిరుపతి నుండి రేణిగుంటకు వచ్చేవారు ,పోయేవారు , తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు ఇదివరకు పంచాయతీ అధికారులు తూతూ మంత్రంగా ప్యాచ్ వర్క్ లను చేపించిన శాశ్వత పరిష్కారం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు నిత్యం రద్దీగా ఉండటంతో రేణిగుంట చాపల మార్కెట్ నుండి ఫ్లైఓవర్ వరకు ప్రతిరోజు పదుల సంఖ్యలో వాహనాలు యాక్సిడెంట్లు అవుతున్నాయి స్థానిక ప్రజలు బజారుకి రావాలన్న బిక్కుబిక్కుమంటూ భయందోనకు గురవుతున్నారు అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారాన్ని అందిస్తే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు

# సిపిఎం సామూహిక దీక్షలకు విశేష స్పందన

**మద్దతిచ్చిన వైకాపా, కాంగ్రెస్, విసికే, ప్రజాసంఘాలు**

**ప్రభుత్వాసుపత్రి ప్రయివేట్ పరం కానివ్వం షాజహాన్ బాషా హామీ**

**నెల రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే ప్రజా ఉద్యమం తప్పదన్న సిపిఎం**





మదనపల్లి జనవరి 22 మనం న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రి ప్రవేటీకరణ కాకుండా కాపాడుకుందాం అని సిపిఎం చేపట్టిన సామూహిక దీక్షలకు విశేష స్పందన లభించింది. రెండో రోజు బుధవారం దీక్షలు కొనసాగాయి. ఈ దీక్షలకు వైకాపా, కాంగ్రెస్, విసికె పార్టీలు, సీఐటీయూ, ఐటీయూసీ, ఉపాధ్యాయ సంఘం, అంగన్వాడీ యూనియన్, దళిత సంఘర్షణ సమితి, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘ (ఐద్వా), వాల్మీకి సంఘం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఆర్టీసీ బస్టాండ్ ఆటో స్టాండ్ యూనియన్ తదితర సంఘాలు మద్దతు ఇస్తూ దీక్షలలో పాల్గొన్నారు. దీక్ష శిబిరాన్ని మదనపల్లి శాసన సభ్యులు షాజహాన్ బాషా సందర్శించి, సిపిఎం నాయకులకు పూలమాల వేసి అభినందనలు తెలిపారు. అనంతరం షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు విశిష్టమైన సేవలు అందించిన ప్రభుత్వ ఆసుపత్రిని ప్రయివేట్ పరం కానివ్వం అని అన్నారు. తిరుపతి లో ఉన్న స్విమ్ హాస్పిటల్ కంటే ఎక్కువ గా మదనపల్లి హాస్పిటల్ లోనే అవుట్ పేషంట్లు వస్తున్నారని, ప్రతి రోజు 20, 30 శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని అభివర్ణించారు. ఘన చరిత్ర కలిగిన మదనపల్లి ఆసుపత్రి కోల్పోతే చరిత్ర క్షమించదని, కాపాడుకోవడంలో ముందు బాగాన ఉంటానని, నెల రోజుల్లో ఆసుపత్రిలో ఖాళీ పోస్టులను భర్తీ చేపించు భాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. వైకాపా నియోజకవర్గ ఇంచార్జి నిసార్ అహ్మద్ మాట్లాడుతూ మదనపల్లి ప్రజల ఆకాంక్ష మేరకు మదనపల్లికి జిల్లా ఆసుపత్రి ని తెచ్చిన ఘనత వైకాపాదే అన్నారు. జిల్లా ఆసుపత్రి, మెడికల్ కాలేజీ ప్రవేట్ పరం చెయ్యడం దుర్మార్గం అన్నారు. మెడికల్ కాలేజీ, ఆసుపత్రి ని రాజకీయాలకు అతీతంగా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రి కాపాడుకోవడానికి సిపిఎం చేపట్టాడాన్ని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్ సంస్థలకు దారదత్తం చేసే బీజేపీ తో దోస్తీ చేస్తున్న తెలుగుదేశం అదే దారిలో ఉండటం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రజల హక్కు అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి రక్షణ కోసం కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా గారి హామీ మేరకు నెల రోజుల్లో ఆసుపత్రిలో ఖాళీగా సిబ్బంది పోస్టులు భర్తీ చెయ్యాలని, నర్సింగ్ సిబ్బంది కౌన్సిలింగ్ రద్దు చెయ్యాలని కోరారు. అప్పటి వరకు సామూహిక దీక్షలు విరామిస్తున్నామని, ఉద్యమం తాత్కాలిక విరామం ప్రకటించారు. నెల రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరిశర్మ, నాగరాజు, ప్రభాకర్ రెడ్డి, కృష్ణమూర్తి, నరసింహులు, ఉత్తన్న, ఆంజప్ప వివిధ పార్టీల, ప్రజా సంఘాలు నాయకులు, పాల్గొన్నారు.

# నేడు చిత్తూరులో జాతీయ ఉర్దూ సదస్సు, కవి సమ్మేళనం



మదనపల్లి జనవరి 22,మనం న్యూస్:నేడు (గురువారం )స్థానిక పీవీకేఎన్ ప్రభుత్వ అటానమస్ కళాశాల లో జాతీయ స్థాయి ఉర్దూ సదస్సు, కవీ సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ జీవన జ్యోతి, ఉర్దూ విభాగాధిపతి డాక్టర్ అన్వర్ హుసేన్ లు తెలిపారు. చిత్తూరు జిల్లా లో ఉర్దూ భాష యొక్క స్థితిగతులు అనే అంశం పై సదస్సులో వక్తలు పేపర్ ప్రజెంటేషన్ తో పాటు చర్చ జరుగుతోందని వారు తెలిపారు. అనంతరం ఉర్దూ కవీ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ప్రొఫెసర్ ఖాసిం అలీ ఖాన్, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉర్దూ ఆచార్యులు డాక్టర్ నిసార్ అహ్మద్, డాక్టర్ అమీనుల్లా, డాక్టర్ వసీఉల్లా బఖ్తియారి హాజరు కానున్నట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా

సందర్భంగా డాక్టర్ అన్వర్ హుస్సేన్ రచించిన "ఉర్దూ కే ముంతఖబ్ సఫర్‌నామోం కా తహ్ ఖీఖీ–ఓ–తన్ ఖీది జాయిజా" అన్నే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందన్నారు.

# రాయచోటి లో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థులు అవగాహన ర్యాలీ.

రాయచోటి. జనవరి 22. మనం న్యూస్. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రాయచోటి పట్టణంలో బుధవారం ట్రాఫిక్ పోలీసులు మరియు విద్యార్థులు అవగాహన ర్యాలీని డిఎస్పి కృష్ణమోహన్ జెండా ఊపి ప్రారంభించారు. చెక్ పోస్ట్ శివాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ బంగ్లా సర్కిల్ మీదుగా బస్టాండ్ సర్కిల్ వరకుఅన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థులు కలిసి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డిఎస్పి కృష్ణమోహన్ జెండా ఊపి ప్రారంభించారు. చెక్ పోస్ట్ శివాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ బంగ్లా సర్కిల్ మీదుగా బస్టాండ్ సర్కిల్ వరకు కొనసాగింది. విద్యార్థులు ప్ల కార్డులు చేతపట్టి ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలంటూ నినాదిస్తూ ముందుకు సాగారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని రాయచోటి డిఎస్పి కృష్ణమోహన్ అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ నేరమని, మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు చోటు చేసుకుంటే సంబంధిత వాహన యజమానుల పై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ విశ్వనాథరెడ్డి, అర్బన్ సీఐ చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారి సూచన మేరకు...

ఉగ్రవాద కాల్పుల్లో వీరమరణం పొందినలిచిత్తూరు జిల్లా, బంగారు పాళెం మండలం,రాగిమాని పెంట గ్రామానికి చెందిన వీర జవాన్ పంగల కార్తీక్.., పార్థివ దేహానికి.., స్వగ్రామంలో .. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారి తరపున పుష్పమాలలతో ఘన నివాళులు అర్పించిన చిత్తూరు ఎంపీ కార్యాలయం సిబ్బంది

## 23న శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ 133వ జయంతి

తిరుపతి(టీటీడి),జనవరి22,మనం న్యూస్: శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారిసంకీర్తనలను రాగి రేకుల నుండి పరిష్కరించి గ్రంథస్తం చేయడంతో పాటు వందల కృతులను స్వరపరిచిన సంగీత, సాహిత్య విద్వాంసులు శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ 133వ జయంతి కార్యక్రమం జనవరి 23వ తేదీన జరుగనుంది. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు, హిందూ ధార్మిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 10.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ అనంతపురం జిల్లా రాళ్లపల్లి గ్రామంలో 1893, జనవరి 23న జన్మించారు. మైసూరు మహారాజ కళాశాలలో 38 సంవత్సరాలు తెలుగు ఆచార్యులుగా సేవలందించారు. రేడియోకు "ఆకాశవాణి" అని పేరు పెట్టింది వీరే. వీరి ప్రతిభను గుర్తించి అప్పటి టీటీడీ ఈవో శ్రీ చెలికాని అన్నారావు 1949లో శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనా సంస్థ బాధ్యతలను అప్పగించారు. అప్పటికే తిరుమల శ్రీవారి ఆలయంలోని తాళ్లపాక అరలోంచి వెలుగుచూసిన సంకీర్తనలను పరిష్కరించే బాధ్యతను వారికి అప్పగించారు. సంకీర్తనలను రాగి రేకుల నుండి పరిష్కరించి గ్రంథస్తం చేయడంతోపాటు కొన్ని వందల సంకీర్తనలను ఆయన స్వరపరిచారు. శ్రీఅనంతకృష్ణశర్మను 1979, మార్చి 11న టీటీడీ ఆస్థాన విద్వాంసులుగా నియమించారు

## గ్రామ రైతులు భూముల రీ సర్వేని సద్వినియోగం చేసుకోండి.

**తహసిల్దార్ భీమేశ్వరరావు.**

పీలేరుమనం న్యూస్: అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధేశముల మేరకు వేపులబైలు గ్రామం నందు గురువారం నుండి భూముల రీ-సర్వే నిర్వహించబడునని గ్రామ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మీడియాకు ప్రకటనద్వారా తహసిల్దార్ భీమేశ్వరరావు బుధవారం తెలిపారు.

## ఓటు యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన పరీక్షలు.

చౌడేపల్లి జనవరి 22 మనం న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల




ఆవరణములో బుధవారం ప్రభుత్వ ఆదేశానుసారము మండల స్థాయిలో అన్ని పాఠశాలల విద్యార్థులకు ఈనెల 25న జరగబోవు ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు దేశం యొక్క అభివృద్ధిలో ఓటు యొక్క పాత్ర అనే అంశం పైన వ్యాసరచన వకృత్వపు క్విజ్ ఉపన్యాస పోటీలను నిర్వహించారు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 25న జరుపుతారన్నారు ఏ ప్రజాస్వామ్య దేశానికి అయినా ఆ దేశ అభివృద్ధిలో ఓటు కీలకపాత్ర పోషిస్తుందన్నారు ఒక రాజకీయ నాయకుడిని అందలమెక్కించాలన్న ఆధాః పాతాళానికి పడేయాలన్న ఓటే కీలకమన్నారు అలాంటి ఓటును అనాలోచితంగా బాధ్యతారహితంగా వినియోగిస్తే ప్రజాస్వామ్య ఆశయాలే ప్రశ్నార్థకంగా మారుతాయన్నారు విద్యార్థులు ఇప్పటినుండే ఓటు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఉద్దేశంతోనే పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ సురేంద్ర మురళి ఈశ్వర్ మధుసూదన్ రెడ్డి కవిత సుమిత్ర వెంకటేష్ సుధాకర్ శ్రీనివాసన్ రామకృష్ణ పరిమళ పాల్గొన్నారు

## పరికిదొనలో జరిగిన పశు వైద్య శిబిరానికి విశేష స్పందన.



చౌడేపల్లి జనవరి 22 మనం న్యూస్: మండలంలోని పంచాయతీ కేంద్రం పరికిదొనలో బుధవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులకు ప్రస్తుతం గడ్డుకాలం వచ్చిందని దీంతో రైతులందరూ పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని పశువైద్యాధికారి పవన్ కుమార్ అన్నారు జీవధారమైన పశుసంపదను పరిరక్షించుకునేందుకు ప్రభుత్వం ఈనెల 31వ తేదీ వరకు మండలంలోని అన్ని పంచాయతీలలో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సంకల్పించింది అన్నారు పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశు సంపదను రక్షించుకోవాలన్నారు అనంతరం ఆవులు గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందును స్థాపించారు పశువులకు గర్భకోశ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చూడి దూడల నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఆవులు గొర్రెలు మేకలకు స్ప్రే చేశారు పశువైద్య సిబ్బంది అనూష మౌనిక రామకృష్ణ పంచాయతీ పరిధిలోని పాటి రైతులు పాల్గొన్నారు

## అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు.



చౌడేపల్లి జనవరి 22 మనం న్యూస్: అక్రమంగా మధ్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు ఆయన కథనం మేరకు స్థానిక బస్టాండ్ నందు అక్రమంగా బెల్టు షాపు నిర్వహిస్తున్నారన్న సమాచారం అందడంతో వెళ్లి దాడులు నిర్వహించగా నిలబడి ఏపీ లిక్కర్ విక్రయిస్తున్న పెద్దపంజాణి మండలం నగిరేపల్లి కి చెందిన కరుణాకర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని అతని నుంచి ఆంధ్రప్రదేశ్ మద్యం 24 క్వార్టర్ బాటిల్లు స్వాధీనం పరచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు

# సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ సారథ్యంలో ఏ.పీ. పురోభివృద్ధి సాధిస్తుంది.

**యువత ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.**

**టీడీపీ యువనేత రావిళ్ళ చందు చౌదరి**

వెదురు కుప్పం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీ.ఎం. పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పురోభివృద్ధి వైపు పయనిస్తుందని గంగాధర నెల్లూరు నియోజకవర్గం, వెదురు కుప్పం మండల తెలుగు దేశం పార్టీ యువనేత రావిళ్ళ చందు చౌదరి పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ సచివాలయంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్థన్ రెడ్డిని జిడి నెల్లూరు నియోజకవర్గం,వెదురు కుప్పం మండల తెలుగు దేశం పార్టీ యువనేత రావిళ్ళ చందు చౌదరి మర్యాద పూర్వకంగా కలిసి, తిరుమల శ్రీవారి తీర్థం ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా జిడి నెల్లూరు నియోజకవర్గం,వెదురు కుప్పం మండలంలో నెలకొన్న సమస్యలను మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్థన్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు యువ నాయకుడు చందు చౌదరి బుధవారం వెదురు కుప్పం మండలంలో మీడియాకు తెలియజేశారు.

ఎన్డీఏ ప్రభుత్వం నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో ప్రగతి వైపు పైన వస్తుందని రాష్ట్ర మంత్రి చెప్పిన విషయాన్ని



యువ నాయకుడు చందు తెలియజేశారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మరీ ముఖ్యంగా యువత ఉజ్వల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని మంత్రి జనార్దన్ రెడ్డి తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు. యువత పార్టీకి వెన్నుముకలా పని చేయాలని తనకు సూచించినట్లు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం పనిచేసే వారికి గుర్తింపునివ్వడమే కాక,.. సముచిత స్థానం కల్పిస్తుందని మంత్రి చెప్పినట్లు చందు చౌదరి వివరించారు.

# రైతాంగ సమస్యల పరిష్కారానికై 26న జరిగే స్కూటర్ ర్యాలీ జయప్రదం చేయండి

**ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్.జనార్ధన్**



పలమనేరు, మనం న్యూస్ జనవరి 22 :కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు దేశవ్యాప్తంగా జరిగే స్కూటర్ ర్యాలీని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి.జనార్ధన్ పేర్కొన్నారు. బుధవారం పలమనేరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ కేంద్రంగా రైతాంగం పండించే అన్ని పంటలకు కనీసం మద్దతు ధర (ఎం ఎస్ పి ) కల్పించాలని ఒక సంవత్సరం కు పైగా ఉద్యమిస్తున్నా కేంద్రం సాచివేత ధోరణితో వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. గతంలో రైతాంగ ఉద్యమానికి తల యొగ్గి ప్రభుత్వం మూడు నల్ల చట్టాలు ఉపసంహరించుకున్నా నేడు తిరిగి మరో రూపంలో దొడ్డిదారిన తిరిగి తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. నూతన మార్కెటింగ్ చట్టాలు, జాతీయ సహకార పాలసీలు రైతాంగ వ్యతిరేక కార్పొరేట్ అనుకూల చట్టాలే నని తద్వారా రైతాంగం మరింత అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని పేర్కొన్నారు. నూతన విద్యుత్ చట్టాన్ని సత్వరం ఉపసంహరించాలని, లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ఉపాధి హామీ కూలీలకు 200 రోజులకు పని కల్పించాలంటూ సంయుక్త కిసాన్ మోర్చా ఉద్యమం సాగిస్తోందన్నారు.

రైతాంగం పండించే అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించే వరకూ ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు.. పలమనేరు లో 26 న జరిగే స్కూటర్ ర్యాలీ కి రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. కాటమయ్య, ఉపాధ్యక్షులు ఎ. రామానాయుడు హాజరవుతారని తెలిపారు.. ఈ సమావేశంలో రైతుసంఘం నేతలు, మంజు,, శిద్ధారెడ్డి లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హుల కు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

బుచ్చినాయుడు కండ్రిగ ,మనం న్యూస్ జనవరి:- 22 ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ కూటమి ప్రభుత్వం పరిపాలనలో సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మండల సర్వసభ సమావేశానికి ఎంపీపీ అధ్యక్షతన ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆరని విద్యనాథరెడ్డి ఎమ్మెల్యే ఆదిమూలం ను గజభాలతో ఘనంగా సత్కరించారు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందో అందరికీ తెలిసిందే.. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అమరావతిలో ప్రపంచ దేశాల పెట్టుబడులను ఆహ్వానిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తూ పారిశ్రామిక దిగ్గజాలను పిలుపునిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ విజనరీ అంటే



చంద్రబాబు నాయుడు ఆయన పరిపాలనకు సహకరించవలసిన బాధ్యత అందరిపై ఉంది అన్నారు మండల సర్వసభ సమావేశంలో ఆయా శాఖల వారీగా ప్రజా సమస్యలపై ఎంపీపీ అధ్యక్షతన

ప్రభుత్వ ఆయా శాఖ అధికారులు ప్రజా అభివృద్ధి సమస్యలను సేకరించి నివేదికలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నారా లోకేష్ ప్రభుత్వం పాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఎమ్మెల్యే తెలిపారు. పేదవారికి పక్కా గృహాలు నిర్మాణం, రైతు భరోసా, ఇతర పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు లబ్ధిదారులు ధ్రువీకరణ పత్రాలను సమర్పించి లబ్ది సేకురాలని చూసి ఇచ్చారు. మన భారతదేశం వ్యవసాయ జీవన ఆధారంగా సాగించే దేశం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీ పథకాలు అవగాహన కలిగి లబ్ధి చేకూరాలనిన్నారు. అర్హత కలిగిన వారికి పింఛన్, పక్క గృహ నిర్మాణ మంజూరు, స్మశానానికి రోడ్డు మార్గం నిర్మాణ పనులు, ప్రతి గ్రామపంచాయతీలో సిసి రోడ్లు ఏర్పాటు, నూతనంగా గృహ నిర్మాణం కోసం అధికారుల ధ్రువీకరణ పత్రాలతో గృహ నిర్మాణ పనులు, వ్యవసాయ సాగులు రైతన్నలకు అందవలసిన ప్రభుత్వ ఆసరా విషయాలపై ప్రభుత్వ అధికారులు సకాలంలో స్పందించి ప్రభుత్వ పాలనకు సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచి సంఘం అధ్యక్షులు ఆరని విద్యనాథరెడ్డి, వైస్ ఎంపీపీ బాబు రెడ్డి, ఎంపీడీవో త్రివిక్రమ రావు, ఎమ్మార్వో సుబ్రహ్మణ్యం, %= ×% నల్లయ్య ,ఎస్సై విశ్వనాథ నాయుడు, కొత్తపాలెం సర్పంచి హరి ప్రసాద్, బి ఎన్ కండ్రిగ ఉప సర్పంచ్ కేఎం రాజా ఎంఈఓ రవీంద్రనాథ్ ఆయా ప్రభుత్వ శాఖ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొనడం జరిగింది

# జర్నలిస్టుల సంక్షేమమే ఏపీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

వెదురు కుప్పం మనం న్యూస్ జనవరి 22: వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఉద్యమాలు నిర్వహిస్తుందని రాష్ట్ర నాయకులు కవరికుంట్ల జయరాజ్ జిల్లా ఎన్నికల అధికారి చల్లా జయచంద్ర, జిల్లా నాయకులు బాలసుబ్రమణ్యం తెలిపారు. బుధవారం కార్వేటినగరం మండల కేంద్రంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరులో ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమ నిధికి నిధులు కేటాయించాలని అక్రిడేషన్ కార్డు మంజూరులో సరళ తరంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల్లో పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. తమిళనాడు ప్రభుత్వం అమలు చేసిన విధంగా జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యాన్ని




15000 రూపాయలు ఇవ్వాలని కోరారు జర్నలిస్టులపై పెరుగుతున్న దాడుల నేపథ్యంలో ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని కోరారు జర్నలిస్టుల సంక్షేమం కోసం అందరూ ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు అనంతరం జిల్లా ఎన్నికల అధికారి చల్లా జయచంద్ర నియోజకవర్గ కమిటీకి ఎన్నికలు నిర్వహించారు సభ్యులు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీని రాష్ట్ర నాయకత్వం ప్రత్యేకంగా అభినందించింది.

ఏపీడబ్ల్యూజేఎఫ్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు బి మోహన్ దాస్ మహా న్యూస్ టీవీ , వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం మునికృష్ణ సుమన్ టీవీ, ఉపాధ్యక్షుడులుగా మోహన్ రెడ్డి ప్రజాశక్తి, శరవణ కుమార్ వార్త, ప్రధాన కార్యదర్శిగా దేవరాజులు, ఆంధ్రప్రభ, ఆర్గనైజం కార్యదర్శిగా ఎం సుబ్రహ్మణ్యం సాక్షి టీవీ, సహాయ కార్యదర్శులు మహేంద్ర సూర్య, కే సుధాకర్ ప్రజాశక్తి, కోశాధికారి రూప్ చంద్రారెడ్డి ఆంధ్రప్రభ తదితర పత్రికల విలేకర్లు పాల్గొన్నారు.

# తొండవాడ ఎన్టీఆర్ కాలనీకీ సీసి రోడ్లతో మహర్దశ: ఎమ్మెల్యే పునవర్తి నాని

**ఎన్టీఆర్ కాలనీకి ఎన్టీఆర్ పంచాయతీగా నామకరణం.= డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**మొదటి విడతగా 12.82కోట్ల రూపాయలను మంజూరు చేయించిన ఎమ్మెల్యే పులివర్తి నాని...**

**తొండవాడలో యువగళంలో నారా లోకేష్ హామీకి నేడు కార్యరూపం...**



చంద్రగిరి: మండలంలోని తొండవాడలో ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణంతో మహర్దశ కలిగిందని ఎమ్మెల్యే పులివర్తి వెంకటమణి ప్రసాద్ ( నాని) అన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎక్స్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నానీ లు సిమెంట్ రోడ్ల నిర్మాణాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలనీ ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలను పట్టించుకున్న దాఖలాలు లేవు... నాడు యువ గళం పాదయాత్రలో ప్రస్తుత ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గతంలో తొండవాడ నందు నిర్వహించిన యువగళం సభలో తొండవాడ కాలనీ స్థితిగతులను తెలుసుకొని తాను అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తానని ఇచ్చిన హామీ నేడు కార్యరూపం దాల్చి తొండవాడ ఎన్టీఆర్ కాలనీకి సీసీ రోడ్లతో మహర్దశను కల్పించారు. ఈ మేరకు ఎన్టీఆర్ కాలనీ నందు సిసి రోడ్లు డ్రైనేజ్ కాలువల ఏర్పాటుకు 12.82 కోట్ల రూపాయల ను మంజూరు చేయించి బుధవారం సాయంత్రం స్థానిక పనులకు ఎమ్మెల్యే పులివర్తి నాని భూమి పూజ చేశారు. అంతే కాక తాను మాటలు చెప్పి మరిచిపోయే ఎమ్మెల్యే ని కాదని చెప్పిన మాటలను చేతల రూపంలో చేసే ఎమ్మెల్యేని అంటూ స్వయంగా రోడ్డు రోలర్ని నడిపి కాలనీ వాసులకు నేనున్నానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ లను ఒప్పించి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించానని ఈ నిధులతో తొలి విడత పనులు శరవేగంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కాలనీ స్థితిగతులను చూపించడానికి గృహ శాఖామాత్యులు పార్థసారధిని తీసుకువచ్చానని తెలిపారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన మీ అందరి రుణం తీర్చుకోవటానికి అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. తాను క్రమశిక్షణ కలిగిన టిడిపి పార్టీలో కింది స్థాయి నుంచి వచ్చానని, అందుకే ప్రజల కోసం,ప్రగతి కోసం పనిచేస్తున్నామన్నారు. ప్రస్తుతం మొదటి విడత పనులను ప్రారంభించామని మరికొన్ని రోజులలో రెండోవ విడత పనులకు శ్రీకారం చుట్టామన్నారు. తాను "అపరిచితుడు" కాదని అందరికీ సుపరిచితుడే నని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు అందరూ కలిసి రావాలని పిలుపు నిచ్చారు. మీ అందరి తోడ్పాటుతో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు సహకరించాలని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఎన్టీఆర్ కాలనీ అనే పేరును ఎన్టీఆర్ పంచాయతీగా పేరు మార్చాలని, మహిళా సంఘాలు, వీధి దీపాలు, డ్రైన్, సిమెంట్ రోడ్లు, స్కూల్, అంగన్వాడీ, వేస్ట్ మేనేజ్మెంట్ అభివృద్ధి కొరకు సహకరించాలని కలెక్టర్ ను కోరారు.

**ఎన్టీఆర్ పంచాయతీగా నామకరణం: కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్.**

తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ లో జెసిగా 8 నెలలపాటు ఇక్కడ పనిచేశాను. నేను ఈ కాలనీకి వచ్చినప్పుడు ప్రభుత్వం ఇంటి పట్టాలు మాత్రమే మంజూరు చేసి ఇల్లు కట్టడానికి,. త్రాగునీటికి, వీధిలైట్లకు సంబంధించి ఎటువంటి నిధులను కేటాయించలేదు. స్లమ్ ఏరియాగా మారుతుందేమోనని భయపడ్డాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయ సాధన కోసం తిరిగి కలెక్టర్ గా బాధ్యతలు ఇచ్చారు. ముఖ్యమంత్రి నారావారిపల్లెకే వచ్చినప్పుడు చంద్రగిరి నియోజకవర్గం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అభివృద్ధి చేయాలని తెలిపారని అన్నారు. జిల్లా కలెక్టర్ గా ఎనిమిది నియోజకవర్గాలను సమానంగా చూడాల్సిన బాధ్యత నాపై ఉన్నది. అయినప్పటికీ చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి పై నన్ను కలిసినప్పుడల్లా ఎమ్మెల్యే ఏదో ఒక అభివృద్ధి ప్రస్తావనతో తన వద్దకు వచ్చేవారని అందులో భాగంగానే ఈ కాలనీని అభివృద్ధి చేయాలని పట్టుబట్టడంతో ఐదు కోట్లు మంజూరు చేయాల్సి ఉండగా 12 కోట్ల 82 లక్షలు చంద్రగిరి ఎమ్మెల్యే సంకల్పంతోనే సాంక్షన్ చేయవలసి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపిన పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ వెంటనే స్పందించారు. ఎన్టీఆర్ కాలనీకి ఎన్టీఆర్ పంచాయతీ గా పేరు మార్చుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలు, వీధి దీపాలు, డ్రైన్, సిమెంట్ రోడ్లు, స్కూల్, అంగన్వాడీ, వేస్ట్ మేనేజ్మెంట్ ఎన్టీఆర్ పంచాయతీలో అభివృద్ధికి అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేసేందుకు పూర్తి సహకారం అందిస్తానని కలెక్టర్ ఎమ్మెల్యేకి తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్మోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్, పి ఆర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి మురళి. హౌసింగ్, ఎస్పీడీసీఎల్, పంచాయతీరాజ్, మండల స్థాయి అధికారులు, టిడిపి నాయకులు కుమార్ రాజారెడ్డి, వి సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్ గౌస్ బాషా, ఏజిపల్లి బాలకృష్ణ, సక్కూరి ధనుంజయ రెడ్డి, ఆర్ మునిరత్నం రాయల్, మురళీధర్ రెడ్డి, కూటమి నాయకులు